ఈనాడు

# మార్చిలో పెప్స్‌కాన్-2015 సదస్సు

**కృష్ణలంక, న్యూస్‌టుడే:** అత్యుత్తమ ప్రమాణాలు కలిగిన నిర్మాణాలను అతితక్కువ సమయంలో అందజేసే లక్ష్యంతో సంస్థను స్థాపించామని ప్రీ ఇంజనీర్డ్ స్ట్రక్చర్స్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సూర్యప్రకాష్ తెలిపారు. శుక్రవారం గేట్‌వే హోటల్‌లో సంస్థ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాణ్యత, ఉన్నత ప్రమాణాలు, మార్పులు తదితర అంశాలపై అధ్యయనం చేసే క్రమంలో పెప్స్‌కాన్-2015 పేరిట సంస్థ మార్చి 6,7 తేదీల్లో వడ్డేశ్వరంలోని కె.ఎల్. విశ్వ విద్యాలయంలో సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సులో నిర్మాణ రంగంలో వస్తున్న మార్పులు, నాణ్యత ప్రమాణాలపై ప్రముఖుల వివరణలు ఉంటాయన్నారు. సమావేశంలో పెప్స్‌కాన్-2015 సభ్యులు సి.ఎ. ప్రసాద్, టి. ధర్మతేజ, ఎ.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.